# వర్షాధార మిశ్రమ అంతర పంటల సుస్థిర సేంద్రియ సాగు

# ప్రదర్శనాక్షేత్రాలు

## 2012




## యాక్షన్ ఫ్రెటర్నా ఏకాలజీ సెంటరు

ఉప్పరపల్లి రోడ్డు, బెంగళూరు హైవే

అనంతపురం - 515002, ఆంధ్రప్రదేశ్

**Tel:** +91 (0) 8554 – 244 222, 246 884 **Fax:** +91 (0) 8554 – 244990
**Email:** actionf@sancharnet.in; yvmallareddy@yahoo.co.in
www.af-ecologycentre.org.

# నమూన .1 (ఎకరము)


## ప్రధాన పంటలు :- వేరుశనగ - కంది :- (7:1)

| | |
|---|---|
| **ప్రధాన పంటలు** | వేరుశనగ : 50 కిలోల విత్తనాలు |
| **అంతర పంటలు** | కంది : 2 కిలోలు - పెసలు : 500 గ్రాములు - నువ్వులు: 50 గ్రాములు |
| **రక్షక పంటలు** | జొన్నలు : 1 కిలో - అలసందలు : 1 కిలో |
| **మిశ్రమ - గట్టు పంటలు (రకరకాల కూరగాయలు)** | బెండ : 100 గ్రాములు - గోరుచిక్కుడు: 200 గ్రాములు<br>అనుములు : 250 గ్రాములు - బీర,కాకర,సొర, టమాట,వంగ,మిరప,ప్రతివక్కటి : 25 గ్రాములు<br>గోంగూర : 100 గ్రాములు - బంతిపూలు : 5 గ్రాములు |
| **రిలే పంట** | ఉలవలు : 5 కిలోలు |
| **నేలలు** | ఇసుకతోకూడిన గరప, చల్కా, ఎర్ర గరప నేలలు అనుకూలము. బంకతో కూడిన నల్లనేలలు అనుకూలముకాదు. |
| **ఎరువులు** | దుక్కిలో 5 బండ్ల పశువుల ఎరువుచల్లి కలియదున్నాలి. |
| **ఘనజీవామృతము** | విత్తనం విత్తేటప్పుడు 100 కిలోల బాగామాగిన పశువుల ఎరువుతోబాటు 20 కిలోల ఘనజీవామృతపు పొడికలిపి వెదచల్లి విత్తనం విత్తాలి. 40రోజులకు కలుపు తీసిన వెంటనే 100 కిలోల ఘనజీవామృతపు పొడి వరసలలో మొదళ్ళ వద్దపడేటట్లు చల్లాలి. |
| **విత్తనశుద్ధి** | 10కిలోల వేరుశనగ విత్తనాలకు 1 కిలో ఘనజీవామృతపు పొడికలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి. ఈదామాషాలో వేరుశనగ మొత్తం విత్తనం శుద్ధిచేయాలి. |
| **విత్తేవిధానము** | విత్తనాలు విత్తేముందు 100 కిలోల బాగామాగిన పశువుల ఎరువుతో 20 కిలోల ఘనజీవామృతపు పొడికలిపి పొలం మీద వెదజల్లి, వేరు వేరు రకాలవిత్తనాలు పటంలో చూపినట్లు వరసలలో విత్తాలి. |
| **జీవామృతము పిచికారిచేయుట** | |
| **మొదటి పిచికారి** | విత్తిన 30 రోజులకు ఎకరానికి 100 లీటర్ల నీటిలో 5 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **రెండవ పిచికారి** | విత్తిన 51 రోజులకు 150 లీటర్ల నీటిలో 10 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **మూడవ పిచికారి** | విత్తిన 72 రోజులకు ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **నాల్గవ పిచికారి** | విత్తిన 93 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **ఐదవ పిచికారి కంది** | విత్తిన 114 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **ఆరవ పిచికారి కంది** | విత్తిన 135 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **సమగ్రసస్య రక్షణ** | ➢ ఆకుముడత పురుగు ఉధృతి గమనించుటకు ఎకరాకు నాలుగు డెల్టాట్రాపులు అమర్చాలి. ఉధృతి ఎక్కువగా వుంటే నీమాస్త్రమును పిచికారి చేయాలి.<br>➢ పచ్చపురుగు ఆశించినట్లు గుర్తించడానికి విత్తిన 10రోజులకు ఎకరానికి 4 చోట్ల హైలికోవర్ప లింగాకర్షణ బుట్టలు పెట్టాలి. బుట్టలో 8 రెక్కల పురుగులు గమనించిన యెడల పురుగులను తీసివేసి లింగాకర్షణ బుట్ట మరల పెట్టాలి. రెండు మూడు సార్లు ఈ విధంగా చేసిన తర్వాత కొత్త ఎర పెట్టాలి.<br>➢ విత్తిన 10 రోజులకు జిగురుపూసిన పసుపు తెలుపు రేకులను ఎకరానికి 4 చోట్ల పెట్టాలి. దీని ద్వారా రసం పీల్చే పురుగుల ఉనికిని తెలుసుకోవచ్చు. పురుగులు అతికిన రేకులను తుడిచి మరల జిగురుపూసి పెట్టాలి. ఎకరానికి 4 చోట్ల పక్షి స్థావరాలు అమర్చాలి.<br>➢ రసం పీల్చే పురుగులు గమనించినవెంటనే వేపకషాయం పిచికారి చేయాలి.<br>➢ లద్దె పురుగులను గమనించిన వెంటనే మొదట వేపకషాయం పిచికారి చేసి 10 రోజుల తర్వాత బ్రహ్మాస్త్రం పిచికారి చేయాలి.<br>➢ ఆకు మచ్చలు గమనించిన వెంటనే 6 లీటర్ల పులిసిన మజ్జిగ 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. |

# నెం.1.నమూన ప్రదర్శన క్షేత్రము

# వేరు శనగ - కంది (7:1)

## మిశ్రమ పంటలు




జొన్న - 3

అలసంద -1

+ కంది +పెసర + నువ్వులు

వేరుశనగ -7

వేరుశనగ తీసిన తర్వాత

గట్టు, గ్యాప్, కుంట, గుంట చుట్టు ప్రక్కలు, మిశ్రమ పంటలుగా రకరకాల కూరగాయులు నాటుకోవాలి.

# నమూన .2 (ఎకరము)


## ప్రధాన పంటలు :- కొర్ర - కంది :- (7:1)

| | |
|---|---|
| **ప్రధాన పంటలు** | కొర్ర : 2 కిలోలు |
| **అంతర పంటలు మిశ్రమ** | కంది : 2 కిలోలు - పెసలు : 500 గ్రాములు - నువ్వులు : 50 గ్రాములు |
| **రక్షక పంటలు** | సజ్జ : 500 గ్రాములు - అలసందలు : 500 గ్రాములు |
| **మిశ్రమ - గట్టు పంటలు (రకరకాల కూరగాయలు)** | బెండ : 100 గ్రాములు - గోరుచిక్కుడు : 200 గ్రాములు - అనుములు : 250 గ్రాములు బీర,కాకర,సొర, టమాట,వంగ,మిరప,ప్రతివక్కటి : 25 గ్రాములు - గోంగూర : 100 గ్రాములు బంతిపూలు : 5 గ్రాములు - రిలే పంట - ఉలవలు : 5 కిలోలు |
| **నేలలు** | ఇసుకతోకూడిన గరప, చల్కా, ఎర్ర గరప నేలలు అనుకూలము. బంకతో కూడిన నల్లనేలలు అనుకూలముకాదు. |
| **ఎరువులు** | దుక్కిలో 5 బండ్ల పశువుల ఎరువుచల్లి కలియదున్నాలి. |
| **ఘనజీవామృతము** | విత్తనం విత్తేటప్పుడు 100 కిలోల బాగామాగిన పశువుల ఎరువుతోబాటు 20 కిలోల ఘనజీవామృతపు పొడికలిపి వెదచల్లి విత్తనం విత్తాలి. 40రోజులకు కలుపు తీసిన వెంటనే 100 కిలోల ఘనజీవామృతపు పొడి వరసలలో మొదళ్ళ వద్దపడేటట్లు చల్లాలి. |
| **విత్తనశుద్ధి** | 10కిలోల వేరుశనగ విత్తనాలకు 1 కిలో ఘనజీవామృతపు పొడికలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి. ఈదామాషాలో వేరుశనగ మొత్తం విత్తనం శుద్ధిచేయాలి. |
| **విత్తేవిధానము** | విత్తనాలు విత్తేముందు 100 కిలోల బాగామాగిన పశువుల ఎరువుతో 20 కిలోల ఘనజీవామృతపు పొడికలిపి పొలం మీద వెదజల్లి, వేరు వేరు రకాలవిత్తనాలు పటంలో చూపినట్లు వరసలలో విత్తాలి. |
| **జీవామృతము పిచికారి చేయుటః** | |
| **మొదటి పిచికారి** | విత్తిన 30 రోజులకు ఎకరానికి 100 లీటర్లు నీటిలో 5 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **రెండవ పిచికారి** | విత్తిన 51 రోజులకు 150 లీటర్ల నీటిలో 10 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **మూడవ పిచికారి** | విత్తిన 72 రోజులకు ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **నాల్గవ పిచికారి** | విత్తిన 93 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **ఐదవ పిచికారి కంది** | విత్తిన 114 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **ఆరవ పిచికారి కంది** | విత్తిన 135 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **సమగ్రసస్య రక్షణ** | ➢ ఆకుముడత పురుగు ఉధృతి గమనించుటకు ఎకరాకు నాలుగు డెల్టాట్రాపులు అమర్చాలి. ఉధృతి ఎక్కువగా వుంటే నీమాస్త్రమును పిచికారి చేయాలి.<br>➢ పచ్చపురుగు ఆశించినట్లు గుర్తించడానికి విత్తిన 10రోజులకు ఎకరానికి 4 చోట్ల హైలికోవర్ప లింగాకర్షణ బుట్టలు పెట్టాలి. బుట్టలో 8 రెక్కల పురుగులు గమనించిన యెడల పురుగులను తీసివేసి లింగాకర్షణ బుట్ట మరల పెట్టాలి. రెండు మూడు సార్లు ఈ విధంగా చేసిన తర్వాత కొత్త ఎర పెట్టాలి.<br>➢ విత్తిన 10 రోజులకు జిగురుపూసిన పసుపు తెలుపు రేకులను ఎకరానికి 4 చోట్ల పెట్టాలి. దీని ద్వారా రసం పీల్చే పురుగుల ఉనికిని తెలుసుకోవచ్చు. పురుగులు అతికిన రేకులను తుడిచి మరల జిగురుపూసి పెట్టాలి. ఎకరానికి 4 చోట్ల పక్షి స్థావరాలు అమర్చాలి.<br>➢ రసం పీల్చే పురుగులు గమనించినవెంటనే వేపకషాయం పిచికారి చేయాలి.<br>➢ లద్దె పురుగులను గమనించిన వెంటనే మొదట వేపకషాయం పిచికారి చేసి 10 రోజుల తర్వాత బ్రహ్మాస్త్రం పిచికారి చేయాలి.<br>➢ ఆకు మచ్చులు గమనించిన వెంటనే 6 లీటర్ల పులిసిన మజ్జిగ 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. |

# నెం.2.నమూన ప్రదర్శన క్షేత్రము

# కొర్ర - కంది (7:1)

## మిశ్రమ పంటలు




జొన్న - 3

అలసంద -1

+ కంది +పెసర + నువ్వులు

కొర్ర -7 వరసలు

కొర్ర తీసిన తర్వాత రిలే పంట - ఉలవలు

గట్టు, గ్యాప్, కుంట, గుంట చుట్టు ప్రక్కలు, మిశ్రమ పంటలుగా రకరకాల కూరగాయులు నాటుకోవాలి.

# నమూన .3 (ఎకరము)

## ప్రధాన పంటలు :- జొన్న - కంది :- (7:1)

| | |
|---|---|
| **ప్రధాన పంటలు** | జొన్న : 3 కిలోలు |
| **అంతర పంటలు (మిశ్రమ)** | కంది : 2 కిలోలు - అలసందలు : 500 గ్రాములు - పెసలు : 500 గ్రాములు |
| **మిశ్రమ - గట్టు పంటలు (రకరకాల కూరగాయలు)** | బెండ : 100 గ్రాములు - గోరుచిక్కుడు : 200 గ్రాములు - అనుములు : 250 గ్రాములు బీర,కాకర,సొర, టమాట,వంగ,మిరప,ప్రతివక్కటి : 25 గ్రాములు - గోంగూర : 100 గ్రాములు బంతిపూలు : 5 గ్రాములు |
| **నేలలు** | ఇసుకతోకూడిన గరప, చల్కా, ఎర్ర గరప నేలలు అనుకూలము. బంకతో కూడిన నల్లనేలలు అనుకూలముకాదు. |
| **ఎరువులు** | దుక్కిలో 5 బండ్ల పశువుల ఎరువుచల్లి కలియదున్నాలి. |
| **ఘనజీవామృతము** | విత్తనం విత్తేటప్పుడు 100 కిలోల బాగామాగిన పశువుల ఎరువుతోబాటు 20 కిలోల ఘనజీవామృతపు పొడికలిపి వెదచల్లి విత్తనం విత్తాలి. 40రోజులకు కలుపు తీసిన వెంటనే 100 కిలోల ఘనజీవామృతపు పొడి వరసలలో మొదళ్ళ వద్దపడేటట్లు చల్లాలి. |
| **విత్తనశుద్ధి** | 10కిలోల వేరుశనగ విత్తనాలకు 1 కిలో ఘనజీవామృతపు పొడికలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి. ఈదామాషాలో వేరుశనగ మొత్తం విత్తనం శుద్ధిచేయాలి. |
| **విత్తేవిధానము** | విత్తనాలు విత్తేముందు 100 కిలోల బాగామాగిన పశువుల ఎరువుతో 20 కిలోల ఘనజీవామృతపు పొడికలిపి పొలం మీద వెదజల్లి, వేరు వేరు రకాలవిత్తనాలు పటంలో చూపినట్లు వరసలలో విత్తాలి. |
| **జీవామృతము పిచికారి చేయుటః** | |
| **మొదటి పిచికారి** | విత్తిన 30 రోజులకు ఎకరానికి 100 లీటర్ల నీటిలో 5 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **రెండవ పిచికారి** | విత్తిన 51 రోజులకు 150 లీటర్ల నీటిలో 10 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **మూడవ పిచికారి** | విత్తిన 72 రోజులకు ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **నాల్గవ పిచికారి** | విత్తిన 93 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **ఐదవ పిచికారి కంది** | విత్తిన 114 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **ఆరవ పిచికారి కంది** | విత్తిన 135 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **సమగ్రసస్య రక్షణ** | ➢ ఆకుముడత పురుగు ఉధృతి గమనించుటకు ఎకరాకు నాలుగు డెల్టాట్రాపులు అమర్చాలి. ఉధృతి ఎక్కువగా వుంటే నీమాస్త్రమును పిచికారి చేయాలి.<br>➢ పచ్చపురుగు ఆశించినట్లు గుర్తించడానికి విత్తిన 10రోజులకు ఎకరానికి 4 చోట్ల హెలికోవర్ప లింగాకర్షణ బుట్టలు పెట్టాలి. బుట్టలో 8 రెక్కల పురుగులు గమనించిన యెడల పురుగులను తీసివేసి లింగాకర్షణ బుట్ట మరల పెట్టాలి. రెండు మూడు సార్లు ఈ విధంగా చేసిన తర్వాత కొత్త ఎర పెట్టాలి.<br>➢ విత్తిన 10 రోజులకు జిగురుపూసిన పసుపు తెలుపు రేకులను ఎకరానికి 4 చోట్ల పెట్టాలి. దీని ద్వారా రసం పీల్చే పురుగుల ఉనికిని తెలుసుకోవచ్చు. పురుగులు అతికిన రేకులను తుడిచి మరల జిగురుపూసి పెట్టాలి. ఎకరానికి 4 చోట్ల పక్షి స్థావరాలు అమర్చాలి.<br>➢ రసం పీల్చే పురుగులు గమనించినవెంటనే వేపకషాయం పిచికారి చేయాలి.<br>➢ లద్దె పురుగులను గమనించిన వెంటనే మొదట వేపకషాయం పిచికారి చేసి 10 రోజుల తర్వాత బ్రహ్మాస్త్రం పిచికారి చేయాలి.<br>➢ ఆకు మచ్చలు గమనించిన వెంటనే 6 లీటర్ల పులిసిన మజ్జిగ 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. |

# నెం.3.నమూనా ప్రదర్శన క్షేత్రము

# ప్రధాన పంట జొన్న

## అంతర (మిశ్రమ) పంట కంది + అలసంద + పెసర

(ఒక వరస)





టమోట



బెండ



వంకాయ



బీరకాయ



సొరకాయ



కంది+ అలసంద+పెసర - 1 వరస



జొన్నలు 7 వరసలు

గట్టు, గ్యాప్, కుంట, గుంట చుట్టు ప్రక్కలు, మిశ్రమ పంటలుగా రకరకాల కూరగాయులు నాటుకోవాలి.

# నమూన .4 (ఎకరము)

## ప్రధాన పంటలు :- సజ్జ - కంది :- (7:1)

| | |
|---|---|
| **ప్రధాన పంటలు** | సజ్జ : 3 కిలోలు |
| **అంతర పంటలు (మిశ్రమ)** | కంది : 2 కిలోలు - అలసందలు : 500 గ్రాములు - పెసలు : 500 గ్రాములు |
| **మిశ్రమ - గట్టు పంటలు (రకరకాల కూరగాయలు)** | బెండ : 100 గ్రాములు - గోరుచిక్కుడు : 200 గ్రాములు - అనుములు: 250 గ్రాములు<br>బీర,కాకర,సొర, టమాట,వంగ,మిరప,ప్రతివక్కటి : 25 గ్రాములు<br>గోంగూర : 100 గ్రాములు - బంతిపూలు : 5 గ్రాములు |
| **నేలలు** | ఇసుకతోకూడిన గరప, చల్కా, ఎర్ర గరప నేలలు అనుకూలము. బంకతో కూడిన నల్లనేలలు అనుకూలముకాదు. |
| **ఎరువులు** | దుక్కిలో 5 బండ్ల పశువుల ఎరువుచల్లి కలియదున్నాలి. |
| **ఘనజీవామృతము** | విత్తనం విత్తేటప్పుడు 100 కిలోల బాగామాగిన పశువుల ఎరువుతోబాటు 20 కిలోల ఘనజీవామృతపు పొడికలిపి వెదచల్లి విత్తనం విత్తాలి. 40రోజులకు కలుపు తీసిన వెంటనే 100 కిలోల ఘనజీవామృతపు పొడి వరసలలో మొదళ్ళ వద్దపడేటట్లు చల్లాలి. |
| **విత్తనశుద్ధి** | 10కిలోల వేరుశనగ విత్తనాలకు 1 కిలో ఘనజీవామృతపు పొడికలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి. ఈదామాషాలో వేరుశనగ మొత్తం విత్తనం శుద్ధిచేయాలి. |
| **విత్తేవిధానము** | విత్తనాలు విత్తేముందు 100 కిలోల బాగామాగిన పశువుల ఎరువుతో 20 కిలోల ఘనజీవామృతపు పొడికలిపి పొలం మీద వెదజల్లి, వేరు వేరు రకాలవిత్తనాలు పటంలో చూపినట్లు వరసలలో విత్తాలి. |
| **జీవామృతము పిచికారి చేయుట:** | |
| **మొదటి పిచికారి** | విత్తిన 30 రోజులకు ఎకరానికి 100 లీటర్ల నీటిలో 5 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **రెండవ పిచికారి** | విత్తిన 51 రోజులకు 150 లీటర్ల నీటిలో 10 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **మూడవ పిచికారి** | విత్తిన 72 రోజులకు ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **నాల్గవ పిచికారి** | విత్తిన 93 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **ఐదవ పిచికారి కంది** | విత్తిన 114 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **ఆరవ పిచికారి కంది** | విత్తిన 135 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **సమగ్రసస్య రక్షణ** | ➢ ఆకుముడత పురుగు ఉధృతి గమనించుటకు ఎకరాకు నాలుగు డెల్టాట్రాపులు అమర్చాలి. ఉధృతి ఎక్కువగా వుంటే నీమాస్త్రమును పిచికారి చేయాలి.<br>➢ పచ్చపురుగు ఆశించినట్లు గుర్తించడానికి విత్తిన 10రోజులకు ఎకరానికి 4 చోట్ల హైలికోవర్ప లింగాకర్షణ బుట్టలు పెట్టాలి. బుట్టలో 8 రెక్కల పురుగులు గమనించిన యెడల పురుగులను తీసివేసి లింగాకర్షణ బుట్ట మరల పెట్టాలి. రెండు మూడు సార్లు ఈ విధంగా చేసిన తర్వాత కొత్త ఎర పెట్టాలి.<br>➢ విత్తిన 10 రోజులకు జిగురుపూసిన పసుపు తెలుపు రేకులను ఎకరానికి 4 చోట్ల పెట్టాలి. దీని ద్వారా రసం పీల్చే పురుగుల ఉనికిని తెలుసుకోవచ్చు. పురుగులు అతికిన రేకులను తుడిచి మరల జిగురుపూసి పెట్టాలి. ఎకరానికి 4 చోట్ల పక్షి స్థావరాలు అమర్చాలి.<br>➢ రసం పీల్చే పురుగులు గమనించినవెంటనే వేపకషాయం పిచికారి చేయాలి.<br>➢ లద్దె పురుగులను గమనించిన వెంటనే మొదట వేపకషాయం పిచికారి చేసి 10 రోజుల తర్వాత బ్రహ్మాస్త్రం పిచికారి చేయాలి.<br>➢ ఆకు మచ్చలు గమనించిన వెంటనే 6 లీటర్ల పులిసిన మజ్జిగ 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. |

# నెం.4.నమూన ప్రదర్శన క్షేత్రము

## ప్రధాన పంట సజ్జ (7 వరసలు)

అంతర (మిశ్రమ) పంటలు కంది + అలసంద + పెసర (ఒక వరస)



# నమూన .5 (ఎకరము)

## ప్రధాన పంటలు :- రాగి / సామలు - కంది :- (7:1)


| | |
|---|---|
| **ప్రధాన పంటలు** | చిరుధన్యాం 3 కిలోలు |
| **అంతర పంటలు (మిశ్రమ)** | కంది : 2 కిలోలు - అలసందలు : 500 గ్రాములు - పెసలు : 500 గ్రాములు |
| **మిశ్రమ - గట్టు పంటలు (రకరకాల కూరగాయలు)** | బెండ : 100 గ్రాములు - గోరుచిక్కుడు: 200 గ్రాములు - అనుములు : 250 గ్రాములు<br>బీర,కాకర,సొర, టమాట,వంగ,మిరప,ప్రతివక్కటి : 25 గ్రాములు<br>గోంగూర : 100 గ్రాములు - బంతిపూలు : 5 గ్రాములు |
| **రిలే పంట** | ఉలవలు : 5 కిలోలు |
| **నేలలు** | ఇసుకతోకూడిన గరప, చల్కా, ఎర్ర గరప నేలలు అనుకూలము. బంకతో కూడిన నల్లనేలలు అనుకూలముకాదు. |
| **ఎరువులు** | దుక్కిలో 5 బండ్ల పశువుల ఎరువుచల్లి కలియదున్నాలి. |
| **ఘనజీవామృతము** | విత్తనం విత్తేటప్పుడు 100 కిలోల బాగామాగిన పశువుల ఎరువుతోబాటు 20 కిలోల ఘనజీవామృతపు పొడికలిపి వెదచల్లి విత్తనం విత్తాలి. 40రోజులకు కలుపు తీసిన వెంటనే 100 కిలోల ఘనజీవామృతపు పొడి వరసలలో మొదళ్ళ వద్దపడేటట్లు చల్లాలి. |
| **విత్తనశుద్ధి** | 10కిలోల వేరుశనగ విత్తనాలకు 1 కిలో ఘనజీవామృతపు పొడికలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి. ఈదామాషాలో వేరుశనగ మొత్తం విత్తనం శుద్ధిచేయాలి. |
| **విత్తేవిధానము** | విత్తనాలు విత్తేముందు 100 కిలోల బాగామాగిన పశువుల ఎరువుతో 20 కిలోల ఘనజీవామృతపు పొడికలిపి పొలం మీద వెదజల్లి, వేరు వేరు రకాలవిత్తనాలు పటంలో చూపినట్లు వరసలలో విత్తాలి. |
| **జీవామృతము పిచికారి చేయుట:** | |
| **మొదటి పిచికారి** | విత్తిన 30 రోజులకు ఎకరానికి 100 లీటర్ల నీటిలో 5 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **రెండవ పిచికారి** | విత్తిన 51 రోజులకు 150 లీటర్ల నీటిలో 10 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **మూడవ పిచికారి** | విత్తిన 72 రోజులకు ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **నాల్గవ పిచికారి** | విత్తిన 93 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **ఐదవ పిచికారి కంది** | విత్తిన 114 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **ఆరవ పిచికారి కంది** | విత్తిన 135 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **సమగ్రసస్య రక్షణ** | ➢ ఆకుముడత పురుగు ఉధృతి గమనించుటకు ఎకరాకు నాలుగు డెల్టాట్రాపులు అమర్చాలి. ఉధృతి ఎక్కువగా వుంటే నీమాస్త్రమును పిచికారి చేయాలి.<br>➢ పచ్చపురుగు ఆశించినట్లు గుర్తించడానికి విత్తిన 10రోజులకు ఎకరానికి 4 చోట్ల హెలికోవర్ప లింగాకర్షణ బుట్టలు పెట్టాలి. బుట్టలో 8 రెక్కల పురుగులు గమనించిన యెడల పురుగులను తీసివేసి లింగాకర్షణ బుట్ట మరల పెట్టాలి. రెండు మూడు సార్లు ఈ విధంగా చేసిన తర్వాత కొత్త ఎర పెట్టాలి.<br>➢ విత్తిన 10 రోజులకు జిగురుపూసిన పసుపు తెలుపు రేకులను ఎకరానికి 4 చోట్ల పెట్టాలి. దీని ద్వారా రసం పీల్చే పురుగుల ఉనికిని తెలుసుకోవచ్చు. పురుగులు అతికిన రేకులను తుడిచి మరల జిగురుపూసి పెట్టాలి. ఎకరానికి 4 చోట్ల పక్షి స్థావరాలు అమర్చాలి.<br>➢ రసం పీల్చే పురుగులు గమనించినవెంటనే వేపకషాయం పిచికారి చేయాలి.<br>➢ లద్దె పురుగులను గమనించిన వెంటనే మొదట వేపకషాయం పిచికారి చేసి 10 రోజుల తర్వాత బ్రహ్మాస్త్రం పిచికారి చేయాలి.<br>➢ ఆకు మచ్చలు గమనించిన వెంటనే 6 లీటర్ల పులిసిన మజ్జిగ 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. |

# నెం.5.నమూన ప్రదర్శన క్షేత్రము

## ప్రధాన పంట రాగి/సామలు (7 వరసలు)

### అంతర (మిశ్రమ) పంటలు కంది + అలసంద + పెసర (ఒక వరస)

### రిలే పంట ఉలవలు



# నమూన .6 (ఎకరము)

## ప్రధాన పంటలు :- అముదం - కంది :- (7:1)


| | |
|---|---|
| **ప్రధాన పంటలు** | అముదం : 2 కిలోలు |
| **రక్షక పంటలు** | జొన్నలు : 1 కిలోలు - అలసందలు : 500 గ్రాములు |
| **అంతర పంటలు (మిశ్రమ)** | కంది : 2 కిలోలు - పెసలు : 500 గ్రాములు - నువ్వులు : 50 గ్రాములు |
| **మిశ్రమ - గట్టు పంటలు (రకరకాల కూరగాయలు)** | బెండ : 100 గ్రాములు - గోరుచిక్కుడు : 200 గ్రాములు - అనుములు : 250 గ్రాములు<br>బీర,కాకర,సొర, టమాట,వంగ,మిరప,ప్రతివక్కటి : 25 గ్రాములు<br>గోంగూర : 100 గ్రాములు - బంతిపూలు : 5 గ్రాములు |
| **నేలలు** | ఇసుకతోకూడిన గరప, చల్కా, ఎర్ర గరప నేలలు అనుకూలము. బంకతో కూడిన నల్లనేలలు అనుకూలముకాదు. |
| **ఎరువులు** | దుక్కిలో 5 బండ్ల పశువుల ఎరువుచల్లి కలియదున్నాలి. |
| **ఘనజీవామృతము** | విత్తనం విత్తేటప్పుడు 100 కిలోల బాగామాగిన పశువుల ఎరువుతోబాటు 20 కిలోల ఘనజీవామృతపు పొడికలిపి వెదచల్లి విత్తనం విత్తాలి. 40రోజులకు కలుపు తీసిన వెంటనే 100 కిలోల ఘనజీవామృతపు పొడి వరసలలో మొదళ్ళ వద్దపడేటట్లు చల్లాలి. |
| **విత్తనశుద్ధి** | 10కిలోల వేరుశనగ విత్తనాలకు 1 కిలో ఘనజీవామృతపు పొడికలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి. ఈదామాషాలో వేరుశనగ మొత్తం విత్తనం శుద్ధిచేయాలి. |
| **విత్తేవిధానము** | విత్తనాలు విత్తేముందు 100 కిలోల బాగామాగిన పశువుల ఎరువుతో 20 కిలోల ఘనజీవామృతపు పొడికలిపి పొలం మీద వెదజల్లి, వేరు వేరు రకాలవిత్తనాలు పటంలో చూపినట్లు వరసలలో విత్తాలి. |
| **జీవామృతము పిచికారి చేయుటః** | |
| **మొదటి పిచికారి** | విత్తిన 30 రోజులకు ఎకరానికి 100 లీటర్లు నీటిలో 5 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **రెండవ పిచికారి** | విత్తిన 51 రోజులకు 150 లీటర్ల నీటిలో 10 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **మూడవ పిచికారి** | విత్తిన 72 రోజులకు ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల జీవామృతము కలిపివాడాలి. |
| **నాల్గవ పిచికారి** | విత్తిన 93 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **ఐదవ పిచికారి కంది** | విత్తిన 114 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **ఆరవ పిచికారి కంది** | విత్తిన 135 రోజుల తర్వాత ఎకరానికి 200 లీటర్ల నీటిలో 20 లీటర్ల ద్రవ జీవామృతం. |
| **సమగ్రసస్య రక్షణ** | ➢ ఆకుముడత పురుగు ఉధృతి గమనించుటకు ఎకరాకు నాలుగు డెల్టాట్రాపులు అమర్చాలి. ఉధృతి ఎక్కువగా వుంటే నీమాస్త్రమును పిచికారి చేయాలి.<br>➢ పచ్చపురుగు ఆశించినట్లు గుర్తించడానికి విత్తిన 10రోజులకు ఎకరానికి 4 చోట్ల హైలికోవర్ప ( లింగాకర్షణ బుట్టలు పెట్టాలి. బుట్టలో 8 రెక్కల పురుగులు గమనించిన యెడల పురుగులను తీసివేసి లింగాకర్షణ బుట్ట మరల పెట్టాలి. రెండు మూడు సార్లు ఈ విధంగా చేసిన తర్వాత కొత్త ఎర పెట్టాలి.<br>➢ విత్తిన 10 రోజులకు జిగురుపూసిన పసుపు తెలుపు రేకులను ఎకరానికి 4 చోట్ల పెట్టాలి. దీని ద్వారా రసం పీల్చే పురుగుల ఉనికిని తెలుసుకోవచ్చు. పురుగులు అతికిన రేకులను తుడిచి మరల జిగురుపూసి పెట్టాలి. ఎకరానికి 4 చోట్ల పక్షి స్థావరాలు అమర్చాలి.<br>➢ రసం పీల్చే పురుగులు గమనించినవెంటనే వేపకషాయం పిచికారి చేయాలి.<br>➢ లద్దె పురుగులను గమనించిన వెంటనే మొదట వేపకషాయం పిచికారి చేసి 10 రోజుల తర్వాత బ్రహ్మాస్త్రం పిచికారి చేయాలి.<br>➢ ఆకు మచ్చలు గమనించిన వెంటనే 6 లీటర్ల పులిసిన మజ్జిగ 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. |

# నెం.6.నమూన ప్రదర్శన క్షేత్రము

# ఆముదము - కంది (1:1)

**మిశ్రమ అంతరపంటలుః- పెసలు+ నువ్వులు + గోరుచిక్కుడు + అనుములు + గోంగూర + బంతి పూలు**

**మిశ్రమ - గట్టు పంటలు (రకరకాల కూరగాయాలు) రక్షక పంటలు - జొన్న, అలసంద**





రక్షక పంటలు
జొన్న 3 వరసలు
అలసంద 1 వరస



ఆముదము -1



కంది 1వరస



మిశ్రమ అంతర పంటలు (రకరకాల పప్పు దినుసులు కూరగాయలు 6 వరసలు

# 7 వ. నమూన

# వరి - శ్రీ పద్ధతి

శ్రీ వరిసాగు పద్ధతిలో అత్యధిక దిగుబడి సాధించాలంటే 6 ప్రధానాంశాలు పాటించాలి.

1) 2 కిలో విత్తనం ఒక సెంటు మడిలో పలచగా వెదచల్లి ఎత్తునారు మడిలో పెంచాలి.

2) 8 నుండి 12 రోజుల నారు (2 ఆకులదశలో ) నాటాలి.

3) మ్రార్కర్తు తోలి ఎటుచూసినా 25 సెం.,మీ., దూరంవుండేటట్లు ఒక మొక్కమాత్రమే నాటాలి. సారం తక్కుగా వుంటే 2 మొక్కలకు మించి నాటరాదు.

4) **కలుపు నివారణ ః-** నాటిన 10 రోజులకు ఒకసారి, ఆ తర్వాత 10 రోజుల వ్యవధిలో మూడుసార్లు కోనో / రోటరి వీడరుతో నేలను కదిలిస్తే కలుపు మొక్కలు వేలలోకలిసి సత్తవనిస్తాయి. ఈ విధంగాచేస్తే ప్రతిసారి ఎకరానికి 4 క్వింటాళ్ల పచ్చి రొట్ట భూమికిచేరుస్తుంది. రెండుసార్లకంటే ఎక్కువగా వీడరుతో పనిచేస్తే ఒకొక్కసారికి ఎకరానికి 8 క్వింటాళ్ళ అధిక దిగుబడి వస్తుందని రైతుల అనుభవం తెలియచేస్తున్నది.

5) **నీటియాజమాన్యంః-** నాటిన 3 రోజునుండి 60 రోజుల వరకు పలచగానీరు పెట్టాలి. 2 - 3 సెం.,మీ.,లోతు కంటే ఎక్కువ పెట్టరాదు. ఆ తర్వాత కోత దశవరకు 5 సెం.,మీ., లోతు వరకునీరు పెట్టాలి.


6) **సేంద్రియపు టెరుపులు ః-** సేంద్రియపు టెరువులు బాగావాడి భూసారంపెంచాలి. ఘనజీవామృతం, విత్తనశుద్ధికి, బీజామృతము, ప్రోటోకాల్ ప్రకారం జీవామృతం తప్పక వాడాలి.

**సస్యరక్షణః-** సమగ్రసస్యరక్షణ పాటించాలి.రసంపీల్చేపురుగుల నివారణకు వేపకషాయం, అగ్నిఅస్త్రం పిచికారి చేయాలి.ఆకులు, కాండము, కంకులు తినే పురుగులకు వేపకషాయం - బ్రహాస్త్రం పిచికారి చేయాలి. వేరు కుళ్ళు వేరు పురుగల నివారణకు దమ్ములోనే 1 - 2 క్వింటాళ్ళు వేపచక్కగాని, వేపగింజలపొడిగాని కలియదూన్నాలి. తెగుళ్ళ నివారణకు ఎకరానికి 3 రోజులు పులియబెట్టిన మజ్జిగ 6 లీటర్లు 100 లీటర్లు నీటిలో కలిపి 50, 100, 130 రోజులప్పుడు పిచికారిచేయాలి.ఎకరానికి జిగురుపూసిన పసుపు / తెలుపు రేకులు 4 చోట్ల, పక్షిస్థావరాలు 4 చోట్ల అమర్చాలి.

**జీవామృతముః-** ప్రోటోకాల్ ప్రకారము ప్రతిసారి 200 లీటర్ల జీవామృతము 4 - 5 సార్లు నీటితో పాటు పంటకు వదిల్లాలి.

# నెం.7.నమూనా ప్రదర్శన క్షేత్రము

## శ్రీవరి సాగు



# 8వ నమూన


# సాంప్రదాయ వరి సాగు (సేంద్రియ పద్ధతి) :-(ఎకరము)

- దుక్కిలో 5 బండ్లపశువుల ఎరువు వేయాలి
- నాట్లకు 15 రోజుల ముందుగా పచ్చియాకు రొట్ట ఎకరానికి 1 టన్ను వేసి దుక్కిలో కలియ దున్ని మురగనివ్వాలి.

| | |
|---|---|
| **విత్తనము - నారుమడి :-** | ఎకరానికి 30 కిలోల బి.పి.టి 5204 వరి రకము బీజామృతముతో శుద్ధిచేసి 4-5 సెంట్ల విస్తీర్ణములో ఎత్తునారుమడిలో వేసుకోవాలి - నారుమడిలో - 100 కిలోల మాగిన పశువుల ఎరువులో 20 కిలోల ఘనజీవామృతపు పొడివేసి చదును చేసి మొలచిన విత్తనాలు చల్లాలి - అవసరమైతె మెలచిన 10 రోజులకు 10 కిలోల ఘనజీవామృతపు పొడి సాయంకాలం మడి మీద చల్లాలి. |
| **నాటుట :-** | 25 -30 రోజుల నారు - దుబ్బుకు - 2-3 మెక్కలు మాత్రమే ఉండేటట్లు నాటించాలి. |
| **కలుపు నివారాణ :-** | నాటు వేసిన 25 రోజుల ఒకసారి 45 రోజులకు యింకొకసారి కలుపు తీయించాలి. |
| **ఘనజీవామృతం :-** | రెండవసారి కలుపు తీసినపుడు ఎకరానికి - 100 కిలోల ఘన జీవామృతం పొడి దుబ్బల మెదళ్ళ వద్ద పడేటట్లు చల్లాలి. |
| **నీటి యాజమాన్యము :-** | నాటిన - 60 రోజుల వరకు 2-3 సెం.మీటర్లు లోతు నీరు పెట్టాలి - ఆ తర్వాత కోత వరకు 5 సెం.మీటర్లు లోతు వరకు - నీరు వుంచాలి - మధ్య మధ్య 10 రోజుల కొకసారి 2 రోజులు - నీరు నిల్వ వుంచకుండా ఆరనిస్తూ వుండాలి. |
| **జీవామృతం :-** | వరికి సిఫార్సు చేసిన ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి. |
| **సస్యరక్షణ :-** | రసం పీల్చే పురుగులను వేపకషాయం అగ్నిఅస్త్రం, ఆకులు, కాండం, కంకులు తినే పురుగులకు వేపకషాయం, బ్రహ్మాస్త్రం పిచికారి చేయాలి. తెగుళ్ళకు - ఎకరానికి 6 లీటర్ల 3 రోజులు పులియబెట్టిన మజ్జిగ 100 లీటర్ల నీటిలో కలిపి - నెలకొకసారి 2-3 సార్లు పిచికారి చేయాలి. జిగురు పూసిన పసుపు/తెలుపు రంగు రేకులు ఎకరంలో 4 చోట్ల మరియు పక్షి స్థావరాలు 4 చోట్ల అమర్చాలి. |

# నెం.8.నమూనా ప్రదర్శన క్షేత్రము

## వరి సంప్రదాయ సాగు



# 9వ నమూన

## వర్షాధార వరిసాగు ః- (సాంప్రదాయ పద్దతి) (ఎకరము)

**నేలలు ః-** చౌడులేని ఏరకం భూమి అయినా, జోము, తేమ వుంటె వర్షా ధారంతో మెట్ట వరిసాగు చేయవచ్చు.

**విత్తనాలు ః-** యమ్‌టియు 1006, వర్షాధార సాగుకు అనువైనది. దిగుబడి ఎకరానికి ,0.8 - 1.2 టన్నులు.
విత్తన మోతాదు ఎకరానికి 30 కిలోలు, నాలుగు చక్కల గొరుతో విత్తుకోవాలి.

**ఎరువులు ః-** దుక్కిలో ఎకరానికి 5 బండ్ల పశువుల ఎరువు వేసి కలియదున్నాలి.

**ఘనజీవామృతం ః-** విత్తేటప్పుడు 100 కిలోల మాగిన పశువుల ఎరువులో 20 కిలోల ఘన జీవామృతపు పొడి కలిపి పొలం మీదచల్లి విత్తనాలు విత్తాలి.

**కలుపునివారణ ః-** 2 సార్లు దంతెలతో కలుపు నివారణ చేయాలి. రెండవసారి కలుపు తీసినపుడు 100 కిలోల ఘనజీవామృతపు పొడి వరుసలలో మొక్కల మెదళ్ళ వద్ద పడేటట్లు చల్లాలి.


**జీవామృతం ః-** ప్రోటోకాల్ ప్రకారం జీవామృతం స్ప్రేయర్ నాజిల్ తీసి వరుసలలో మొక్కల మెదళ్ళ వద్ద తడుపుకుంటూ పోవాలి.

**సస్యరక్షణ ః-** జిగురు పూసిన పసుపు/తెలుపు రేకులు ఎకరానికి 4 చోట్ల మరియు పక్షి స్థారాలు 4 చోట్ల అమర్చాలి. రసం పీల్చే పురుగులకు వేప కషాయం, అగ్నిఅస్త్రం, ఆకులు, కాండం, కంకులు తినేపురుగులకు మొదట వేపకషాయం, ఆతర్వాత 10 రోజులకు బ్రహ్మాస్త్రం పిచికారిచేయాలి. తెగుళ్ళకు - మచ్చలకు 6 లీటర్ల పులిసిన మజ్జిగ 100 లీటర్ల నీళ్ళలో కలిపి పిచికారి చేయాలి.

జిగురు పూసిన పసుపు / తెలుపు రంగుల రేకులు ఎకరానికి 4 మరియు పక్షి స్థావరాలు 4 నాటిన వారం రోజులలోపు అమర్చాలి.

# నెం.౨.నమూన ప్రదర్శన క్షేత్రము

## మెట్టవరి సాగు



# 10 వ నమూన

# ప్రదర్శన క్షేత్రము (ఎకరము) (సేంద్రియ పద్ధతి)ః-


# శనగ ః దనియాలు + కుసుమ (7ః1)

| | |
|---|---|
| **ప్రధాన పంటలు** | శనగ ః 25 కిలోలు - 7 వరుసలు. |
| **సరిహద్దు పంటలు** | జొన్నలు - 1 కిలో - 4 వరుసలు. |
| **అంతర పంటలు (మిశ్రమ)** | ధనియాలు - 2 కిలోలు + కుసుమలు - 2 కిలోలు - 1 వరస |
| **నేలలు** | సారవంతమైన నల్ల రేగడి భూములు అనుకూలము. చౌడు భూములు పనికి రావు. |
| **ఎరువులు** | దుక్కిలో ముందుగానే ఎకరానికి 5 బండ్ల పశువుల ఎరువు వేసి కలియదున్నాలి. విత్తే సమయంలో 100 కిలోల బాగామాగిన పశువుల ఎరువులో 25 కిలోల ఘనజీవామృతపు పొడి కలిపి పొలం మీద చల్లి విత్తుకోవాలి. |
| **విత్తనశుద్ధి మరియు విత్తేవిధానము** | 25 కిలోల విత్తనానికి, 2-3 కిలోల ఘనజీవామృతపు పొడితో కలిపి శుద్ధి చేసిన పొడితో పాటే విత్తనాలు, విత్తాలి. ఈ విధంగానే, కుసుమలు, ధనియాలు, విత్తన శుద్ధి చేయాలి. |
| **కలుపు నివారణ** | విత్తిన 30 రోజులకు కలుపు తీయకముందె ఎకరానికి 100 కిలోల ఘనజీవామృతపు పొడి చల్లి, వెంటనే కలుపు తీయించి కలుపు మొక్కల వరుసల మధ్య ఎక్కడి కలుపు అక్కడే నేలమీద పరచాలి. |
| **జీవామృతము పిచికారి చేయుటః** | |
| **మొదటి పిచికారి** | విత్తిన 30 జులకు 100 లీటర్ల నీటిలో 5 లీటర్ల జీవామృతం పిచికారి చేయాలి. |
| **రెండవ పిచికారి** | విత్తిన 51 రోజులకు 100 లీటర్ల నీటిలో 10 లీటర్ల జీవామృతము పిచికారి చేయాలి. |
| **మూడవ పిచికారి** | విత్తిన 72 రోజులకు 100 లీటర్ల లీటిలో 20 లీటర్ల జీవామృతము పిచికారి చేయాలి. |
| **గమనిక** | ప్రతిసారి మిగిలిన జీవామృతాన్ని స్ప్రేయరు నాజిల్ తీసి మొక్కల వరుసల్లో మొక్క మొదలు వద్ద పడేటట్లు తడుపుకుంటూ పోవాలి. |
| **సస్య రక్షణ** | రసం పీల్చేపురుగులకు నివారణకు మొదటి దశలో వేపకషాయం పిచికారి చేయాలి. ఆకులు, రెమ్మలు, పూత, పిందె, కొాయలు తినే పురుగులకు (శనగ పచ్చపురుగు) నివారణకు మొదట నీమాస్త్రం, తర్వాత బ్రహ్మాస్త్రం 10 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి. ఎకరానికి జిగురు పూసిన పసుపు / తెలుపు రంగు రేకులు 4, హెలికోవర్ప లింగాకర్షక ఎర బుట్టలు 4 చోట్ల పక్షి స్థావరాలు 4 చోట్ల విత్తనాలు మొలచిన వెంటనే (వారంలోపు) అమర్చాలి. |

# నెం.10.నమూనా ప్రదర్శన క్షేత్రము

## శనగ: ధనియాలు + కుసుమ (7:1)


### మిశ్రమ అంతరపంటలు






 జొన్నలు 4

 శనగ 7 వరసలు

 ధనియాలు + కుసుమ 1 వరస

గట్లు, గ్యాప్, కుంట, గుంట చుట్టు ప్రక్కలు, మిశ్రమ పంటలుగా రకరకాల కూరగాయలు నాటుకోవాలి.

# ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు

ఉప్పరపల్లి రోడ్డు, బెంగళూరు హైవే, అనంతపురం

# మా ఆశయం - లక్ష్యం - విలువలు

**1. మా ఆశయం :**

1. గ్రామీణ ప్రజలందరూ ఆర్థిక, జీవనోపాధుల భద్రత కలిగి సాంఘిక సమన్యాయం, స్త్రీ పురుష సమన్యాయం, పరస్పర గౌరవ మర్యాదలతో, సమాజంలో శాంతి ప్రజా స్వామిక వాతావరణంలో పరస్పర సహకారముతో నిర్భయంగా జీవించగలగాలి.
2. ప్రజల కోసం ప్రకృతి, ప్రకృతి కోసం ప్రజలనే అవగాహనతో, జీవవైవిధ్య పరిరక్షణ, సుస్థిరమైన పర్యావరణం, జీవావరణం కాపాడబడుతూ ప్రకృతి ఒడిలో ప్రజలందరూ ఆరోగ్యకరంగా జీవించాలి.

**2. మా లక్ష్యం :**

1. నిస్సహాయులు, నిరుపేద రైతులు, వ్యవసాయ కూలీలను సంఘటితపర్చి, వారితో సంఘాలను స్థాపించి, వాటిని బలోపేతం చేసి వాటి ద్వారా ఆదాయ భద్రత, పౌష్టికాహార, ఆహార భద్రత, సాధికారత, స్వయం సమృద్ధి సాధించడం ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు యొక్క ముఖ్య లక్ష్యం.
2. కరువు కాటకాలతో సతమతమవుతున్న రైతాంగంతో ముఖ్యంగా సన్న, చిన్నకారు, వర్షాధార రైతులతో కలిసి పని చేసి, కనీస పెట్టుబడులతో కరువుకు తట్టుకొనే విధంగా పర్యావరణ సహిత సమగ్ర సుస్థిర వ్యవసాయ పద్ధతులకు అభివృద్ధి చేసి,వాటిని వ్యాప్తి చేయుటకు ఏ.ఎఫ్ సంస్థ అంకితమైనది.(అధిక పెట్టుబడులు, హైటెక్, రసాయనాలకు ప్రత్యమ్నాయంగా)
3. సుస్థిర పర్యావరణం, సమతుల్య జీవావరణం, జీవవైవిధ్యాల్ని పెంపొందిస్తూ, ఎడారీకరణను నివారిస్తూ ప్రజలు మరియు ప్రకృతి ఒకరినొకరు పోషించుకొనే విధంగా సహ జీవనం చేయునట్లు ఏ.ఎఫ్ సంస్థ కృషి చేస్తుంది.
4. నిరుపేదలు, జీవనావకాశాలు లేని మహిళలు, యువత అభివృద్ధి లక్ష్యంగా వారితో కలిసి పని చేస్తూ, స్థానిక వనరుల ఆధారంగా విభిన్న జీవనోపాధుల పెంపుదలలో భాగంగా వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, వ్యవసాయ ఉత్పత్తులకు అదనపు విలువలను జోడించడం, మార్కెటింగ్, వ్యవసాయ రంగాలలో ఆధునిక నైపుణ్యాలను అభివృద్ధి పర్చడానికి ఏ.ఎఫ్ సంస్థ పని చేస్తుంది.
5. గ్రామాలలో స్త్రీ-పురుష వివక్షతలు లేని సాంఘిక సమానత్వం, గౌరవప్రదమైన జీవనం కలుగజేయడంతో పాటు, శాంతి ప్రజాస్వామ్యం, పరస్పర సహకారం, సామాజిక అండదండల ఆధారంగా భాద్యతాయుత సామాజిక వాతావరణం పెంపొందించేందుకు సంస్థ కృషి చేస్తుంది.
6. ప్రభుత్వ సంస్థలతోనూ, భావసారూప్యత కలిగిన ప్రజా సంఘాలతోనూ, ఇతర స్వచ్ఛంద సంస్థలతోనూ, వ్యక్తులతోనూ, మా సంస్థ కలిసి పని చేస్తుంది. ఇందులో భాగంగా సామాజిక ప్రయోజనం కోసం వివిధ సంస్థలు, మేధావులు, నిపుణులు, వ్యక్తులు చేస్తున్న కృషిని బలోపేతం చేస్తూంది. వారితో సమన్వయ పర్చుకుంటుంది.
7. ఏ.ఎఫ్ సంస్థ ఒక సమర్థవంతమైన, చలనశాల, సుస్థిర సంస్థగా పని చేసే లక్ష్యం కలిగి వుంది. నిత్యం తన అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుంటూ, నిరంతరం ప్రజల క్షేమం కోసం పని చేస్తూ వుంటుంది. మారుతున్న పరిస్థితులకు, మారుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తనకుతానుగా మారుతూ, నిరంతరం సమాజాన్ని ప్రభావితం చేస్తుంది.

మా సంస్థ అనంతపురం జిల్లాలో ఒక అంతర్భాగంగా వుంది. ఈ బృహత్ ప్రయత్నంలో మేము ఏకాకులం కాదు. పై ఆశయాలు, లక్ష్యాలు సాధించడానికి ప్రభుత్వము, ప్రభుత్వేతర సంస్థలు, పౌర సంస్థలు, మీడియా, న్యాయ వ్యవస్థ, మేధావులు, శాస్త్రజ్ఞులు, సామాజిక కార్యకర్తలు మొదలగు వ్యవస్థలు ఎన్నో కృషి చేస్తున్నాయి. ఎవరిమటుకు వారు విడివిడిగానూ, సమన్వయంతోనూ ఈ దిశగా కృషి చేస్తున్నారు. ఈ మహత్తర కృషిలో ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటరు జిల్లాలో అంతర్భాగమై తన వంతు పాత్ర చురుకుగా నిర్వహిస్తున్నది.

**3. మా ధర్మాలు :**

ఏ.ఎఫ్ సంస్థ ఆర్.డి.టి ధర్మాలను అన్వయించుకుంటూ వీటిని మార్గదర్శక సూత్రాలుగా సంస్థకు సిబ్బందికి ప్రవర్తనా నియమావళిగా భావించుకుంటోంది.

- పరచింతన
- విధికి మించి కృషి చేయడం
- చేసే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం.
- అవసరమైన ప్రజలకు సాధ్యమయినంత ఎక్కువ మందికి చేరువకాగలగడం.

**4. మా ప్రధాన విలువలు :**

1. **పరచింతన, దయ, నిజాయితీ, కష్టపడి పని చేయడం, విశ్వసనీయత లాంటి ప్రధాన మానవీయ విలువలు**

   ఇతరులపట్ల ప్రేమ, దయ, ఇతరుల శ్రేయస్సు గురించి ఆలోచన, నిజాయితీ, కష్టపడి పని చేసే తత్వం, విశ్వసనీయత లాంటి ప్రధాన మానవీయ విలువలను మేము స్వతహాగా పాటిస్తూ, సమాజంలో ఆ విలువల పెంపుదల కోసం కృషి చేస్తాము. మా ఆశయం, లక్ష్యం, విలువల సాధనకు ఇవే ప్రేరేపితంగా వుంటాయి.

2. **సాంఘిక సమానత్వం, స్త్రీ-పురుష అవగాహన**

   సాంఘికంగా మనుషులందరూ సమానమని మేము విశ్వసిస్తాము. ముఖ్యంగా మహిళలు, అవకాశాల్ని అందుకోలేని వారికి, నిరుపేదలకు ప్రాధాన్యత కల్పించి, సమానత్వం, మర్యాదలు, ఆత్మ గౌరవంతో బతికే విధంగా కృషి చేస్తాము. సంస్థాగతంగానూ, మా ఎ.ఎఫ్ సంస్థ కార్యకలాపాల అమలులోను, ప్రజలతో మేము కలిసి పని చేసే సందర్భాలన్నింటిలోనూ, జండర్ సున్నితత్వం, సామాజిక న్యాయం పాటిస్తూ కుల, స్త్రీ పురుష వివక్షతలకు అవకాశం లేని విధంగా కృషి చేస్తాము.

3. **సుస్థిర పర్యావరణం లక్ష్యంగా**

   మా విధానాలు, పథకాలు అన్నీ సుస్థిర పర్యావరణాన్ని, జీవావరణ సమతుల్య అవగాహనను సుస్థిర వాతావరణం, ప్రకృతి సమతుల్యతలను ప్రతిబింబిస్థాయి.

4. **ప్రభుత్వ సంస్థలు, ఇతర స్వచ్ఛంధ సంస్థలు, సామాజిక వ్యవస్థలు, పౌర సంస్థలతో కలిసి పని చేయడం.**

   మేము ప్రభుత్వ సంస్థలతోనూ, ప్రజా సంఘాలతోనూ, భావసారూప్యం కలిగిన స్వచ్ఛంద సంస్థలు, మీడియా, పౌర సంస్థలతో కలిసి సమన్వయంతో, పరస్పర సహకారంతో పని చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించగలమనే విశ్వాసంతో పని చేస్తాము.

5. **ప్రభుత్వ విధానాలను, పథకాలను ప్రభావితపర్చడం.**

   నిరుపేదలకు, నిస్సహాయులకు, సుస్థిర పర్యావరణానికి అత్యధికంగా ప్రయోజనం చేకూర్చే విథంగా ప్రభుత్వ పథకాలు, విధానాల రూపకల్పనను ప్రభావితం చేయడానికి మేము కృషి చేస్తాము.

6. **పనిలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటించడం.**

   మేము చేసే ప్రతి పనిలోనూ అత్యున్నత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తాము.

7. **సామాజిక అవసరాలకు తగినట్లుగా పని చేయడం - పాఠాలు నేర్చుకోవడం**

   మేము మారుతున్న పరిస్థితులకు, అవసరాలకు తగిన విధంగా మార్పు చెందటానికి, మా అనుభవాల నుండి పాఠాలు నేర్చుకొంటాము. ప్రజల భాగస్వామ్యముతో కార్యక్రమాల రూపకల్పన చేసి, వాటిని అమలు చేస్తూ, మూల్యాంకనం చేస్తూ తద్వారా అనుభవాలు నేర్చుకొంటాము. నూతన ఆలోచనలు, అనుభవాలు, అవిష్కరణలు ఎల్లప్పుడూ నిస్సహాయ ప్రజల, నిరుపేదలను మెరుగుపర్చడానికి ఉపయోగపడే విధంగా కృషి చేస్తాము.

8. **అంతర్గత ప్రజా స్వామ్యం - జట్టుగా పని చేయడం**

   సంస్థ పని చేసే ప్రక్రియలో, కలిసి మెలిసి ప్రజా స్వామ్య పద్ధతిలో ఒక జట్టుగా కలిసి పని చేస్తాము. సంస్థాగత ప్రక్రియలలోనూ, ప్రజలతో కలిసి పని చేసే ప్రక్రియలలోనూ ప్రజా స్వామ్య విధానాన్ని పాటిస్తూ పని చేస్తాము.

9. **పారదర్శకత - జవాబుదారీ విధానం**

   మా భాగస్వాములందరితోనూ మేము పారదర్శకంగానూ, జవాబుదారీతనానికి కట్టుబడి పని చేస్తాము.

ACCION FRATERNA

ecology centre

sustainable . human . nature

# యాక్షన్ ఫ్రెటర్నా ఏకాలజీ సెంటరు


అనంతపురం - 515002, ఆంధ్రప్రదేశ్

**Tel:** +91 (0) 8554 – 244 222, 246 884 **Fax:** +91 (0) 8554 – 244990
**Email:** actionf@sancharnet.in;  fazal_b@yahoo.com
www.af-ecologycentre.org.